Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం, 17 అక్టోబర్ 2024
పేజీలు : 06



## గిరిజన పాఠశాలకు బెంచీల వితరణ చేసిన ప్రముఖ శాస్త్ర వేత్త, రాష్ట్ర బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :



నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజార తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ శాస్త్రవేత్త, రాష్ట్ర బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి స్వచ్ఛందంగా 10 బెంచీలను బుధవారం వితరణ చేసారు. ప్రముఖ శాస్త్ర వేత్త పైడి ఎల్లారెడ్డి వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తారు. దీనిలోభాగంగానే బంజార ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం 10 బెంచీలను ఆయన స్వచ్ఛందంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మూర్తి,మాజీ ఎంపీపీ రాజ్ దాస్, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు, నాయకులు దేవీసింగ్,కిషన్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

నాగి రెడ్డిపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :




నాగిరెడ్డి పేట్ మండలం లోని పోచారం ప్రాజెక్ట్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే కార్యక్రమం లో భాగంగా స్థలాన్ని వారు పరిశీలించినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం మండలంలోని వెంకంపల్లి మంజీరా నదిపై నిర్మించిన నూతన బ్రిడ్జ్ ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, వైస్ చైర్మన్ బాబు రావు, నాగిరెడ్డి పెట్ మాజీ ఎంపీపీ రాజ్ దాస్,మండల కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్, సొసైటీ డైరెక్టర్ బన్నీ, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట రుణాలను లక్ష్యాలకనుగుణంగా అందించాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :





వ్యవసాయ రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంట రుణాలు లక్ష్యానికి అనుగుణంగా, ఎక్కువగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూన్ త్రైమాసిక నకు అంతమయ్యే జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులకు స్వల్ప, దీర్ఘ కాలిక ఋణాలు మరింత ఎక్కువగా మంజూరు చేయాలని అన్నారు. సూక్ష్మ, మధ్య కాలిక ఋణాలు (ఏం.ఎస్.ఏం.ఈ) మంజూరు చేయాలన్నారు. ఇతర ప్రాధాన్యత ఋణాలు అయినటువంటి విద్యా ఋణాలు, ఇంటి ఋణాలు, సామాజిక మౌలిక సదుపాయాల ఋణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ మహిళా సంఘాలకు లక్ష్యానికి అనుగుణంగా ఋణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకు లింకేజీ మొండి బకాయిలు ఒక ప్రణాళికాబద్ధంగా సమీక్షించి వసూళ్ల చేయాలని గ్రామీణాభివృద్ధి, పట్టణ( మెప్మా) అధికారులకు సూచించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల లబ్ధిదారులకు గతంలో సబ్సిడీ మంజూరు అయి బ్యాంక్ ఖాతాలలో జమ అయిన లబ్ధిదారుని యూనిట్లను యుద్ధప్రాతిపదికన గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. వివిధ కారణాల వలన దేవునిపల్లి, వాజిద్ నగర్, మిర్జాపూర్, కామారెడ్డి గంజ్ నిజామాబాద్ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచి లను కామారెడ్డి, బిచ్కుంద, బీర్కూర్, కామారెడ్డి బ్రాంచీలలో విలీనం ప్రక్రియ గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.బి. ఐ. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏం. జడ్. రెహమాన్, నాబార్డ్ డి.డి.ఏం. ప్రవీణ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా షెడ్యూల్ సంక్షేమ శాఖ అధికారిని రజిత, వివిధ శాఖల అధికారులు, 23 బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే ఈవెంట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలను ప్రారంభించాలి

- కలెక్టర్ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :



జిల్లాలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కార్యక్రమాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లో ఈవెంట్ మేనేజ్ మెంట్ కోర్స్ ను పది రోజుల పాటు శిక్షణ పొందిన కామారెడ్డి రూరల్ మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన స్వయం సహాయక బృందం సభ్యురాలు జమున కు బుధవారం రోజున కలెక్టరేట్ ఛాంబర్ లో కలెక్టర్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈవెంట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ పురోగతి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డిపిఎం రమేష్ బాబు, ఏపిఎం మొయిస్, సీసీ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

ఎల్లారెడ్డి మండలం లోని జంగామాయపల్లి క్లస్టర్ లోని , పెద్దారెడ్డి,శివనగర్ గ్రామలలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, తహశీల్దార్ మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.ప్రభుత్వం క్వింటాల్ కి ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఉషా గౌడ్, మాజీ సర్పంచ్ గాదె లక్ష్మి బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణా గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ పద్మా రావ్, డైరెక్టర్లు గాదె సాయిలు,గాదె దుర్గావ్వ, సంగయ్య, గంగారాం తదితరులు పాల్గొన్నారు.





## పోగొట్టుకున్న ఫోన్ ను సిఈఐఆర్ ద్వారా బాధితుడికి అందజేత

**మాచారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

పాల్వంచ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన నర్సాపురం పోచయ్య తండ్రి బాలయ్య అనే వ్యక్తి తన ఫోనును పోగొట్టుకున్నట్లు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మాచారెడ్డి ఎస్సై అనిల్ సీఈఐఆర్ ద్వారా ఫోను ను ట్రేస్ చేసి బుధవారం పోలీస్ స్టేషన్లో బాధితుడికి అప్పగించడం జరిగింది ఎవరైనా ఫోనును పోగొట్టుకున్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.




## ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి

**మాచారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



పాల్వంచ మండలంలోని భవానిపేట పోతారం పరిధిపేట వేల్పుగొండ సింగరాయపల్లి ఆరేపల్లి గ్రామాల్లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని వరి ధాన్యం క్వింటల్ కు 2,320 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం కల్పించిందన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ పాల్వంచ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మజాహర్ షరీఫ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సదాశివనగర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్లు అన్నారు. బుధవారం సదాశివనగర్, పద్మాజివాడి పరిధిలోని మెడేగంలో, ఉత్తునూర్ పరిధిలోని యాచార%శీ%, వజ్జా పల్లి తండాలో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను చైర్మన్లు కమలాకర్ రావు, గంగాధర్, ప్రభాకర్ రావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. వరి ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2320 రూపాయలు, బి గ్రేడ్ కు 2300 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర



పొందాలని పేర్కొన్నారు. రైతుల పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, సీఈఓ లు విగ్నేష్ గౌడ్, దేవేందర్, నయీమ్, డైరెక్టర్లు, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## హిందూ సంఘాల ఆధ్వర్యంలో రేపటి బందును విజయవంతం చేయాలి

**బీర్కూర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం హిందూ సంఘాలు ఆధ్వర్యంలో బంధు నిర్వహించనున్నట్లు హిందూ సంఘాల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ దేవాలయపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బందును నిర్వహిస్తున్నామని ప్రజలందరూ బందుకు స్వచ్ఛందంగా సహకరించాలని ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు బసవరాజ్, గుడికొండ లింగం, గాలయ్య, బీరుగొండ తదితరులు పాల్గొన్నారు..

## మాస్టర్ ప్లాన్ జీవో రద్దు చేయకుంటే మళ్లీ ఉద్యమిస్తాం - మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, రైతు జేపీసీ నాయకులు

**సదాశివనగర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

మాస్టర్ ప్లాన్ జివో రద్దు చేయకుంటే మళ్ళీ ఉద్యమాన్ని తెరపైకి తీసుకొస్తామని రైతు జేఏసీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులు నేటికీ ఎత్తివేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ జీవో రద్దు పై పునరాలోచన చేయాలన్నారు. కొంతమంది రైతులను రాజకీయానికి వాడుకొని కాలక్షేపం గడుపుతున్నారన్నారు. మాస్టర్ ప్లాన్ జీవో రద్దు పై ఎమ్మెల్యేలు స్పందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ జీవో తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వం తరహాలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తే రెండు ప్రభుత్వాలకు తేడా ఉండదు అన్నారు. ప్రభుత్వ సిఎస్ నుండి మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్లు జీవో జారీ చేయాలన్నారు. లేనియెడల మాస్టర్ ప్లాన్ ఉద్యమాన్ని మళ్లీ ఉధృతం చేస్తామన్నారు.



# ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నారులకు వైద్య పరీక్షలు

**బిక్కనూర్, అక్టోబర్ 16 సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రంలోని స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం రాష్ట్రీయ బాల స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఆర్ బి ఎస్ కే వైద్యులు మనోజ్ ఆధ్వర్యంలో పోషక లోపంతో బాధపడుతున్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు బలమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, అప్పుడే ఎత్తుకు తగ్గ బరువు ఉంటారని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తున్న అధికారి వెంకటరమణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ, ఆరోగ్య సూపర్వైజర్ రాజమణి, ఫార్మసిస్ట్ యాదగౌడ్, ఆశా కార్యకర్తలు రేణుక, లావణ్య, సంతోషి, వనజ, సుకన్య, మమత, అండాలమ్మ, భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు వీణ రాణి, వసంత, సునీత, సిద్ధమ్మ, సంతోషి, దేవలక్ష్మి ఆరోగ్య సిబ్బంది శ్యామల చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**భిక్కనూర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మండలంలోని బస్వాపూర్, భిక్కనూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని,తరగతి గదులను, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యను బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు మంచి వేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు..!

## - సొసైటి చైర్మన్ నర్సింలు వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్...!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



ఎల్లారెడ్డి లోని గండిమాసానిపేట్ సొసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ ఏగుల నర్సింలు, వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ బుధవారం ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మాత్రమే వరి ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని తెలిపారు , దళారులకి అమ్మి మోసపోవద్దని తెలియజేసారు క్వింటాల్ కి ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 వందల రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటి సురేష్ ఏ ఈ వో సతిష్ , డైరెక్టర్లు దేవదాస్ , లక్ష్మన్ నాయక్, నర్సింలు , గ్రామ పెద్దలు శ్రవణ్ కుమార్, వహాబ్, వహీద్,బబ్లూ, శంకర్, సిబ్బంది మల్లేష్ , సత్యం , ప్రభుదాస్ తో పాటు రైతులు పాల్గొన్నారు

# కల్లు దుకాణంపై పోలీసుల మెరుపు దాడి

**లింగంపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

- **కల్తీ కల్లు అమ్ముతున్న వ్యక్తులు అరెస్ట్, రిమాండ్**
- **ఎస్సై అరుణ్ ను పోలీస్ సిబ్బందిని అభినందించిన డీఎస్పీ**



నిషేధిత అల్ప్రోజలం కల్తీ రసాయనలతో కల్లు తయారు చేసే వ్యక్తులపై చట్టరిత్య తగు చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు కల్లు వ్యాపారులకు హెచ్చరించారు. బుధవారం లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లింగంపేట్ మండలంలోని సూరాయిపల్లి గ్రామంలో కల్తీ కల్లు అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 15 న సూరాయిపల్లి కలు దుకాణంలో కల్తీకల్లు అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై అరుణ్ పోలీస్ సిబ్బందితో సూరాయిపల్లి మహేశ్వరి రమేష్ గౌడ్ కు చెందిన కల్లు దుకాణం తయారు చేసే గదిలో సోదచేయగా ఒక ప్యాకెట్ లో 30 గ్రాముల ఆల్ప్రోజలం కనబడిందని దాన్ని స్వాధీనం చేసుకొని రమేష్ గౌడ్ ను విచారించగా తాను అట్టి అల్ప్రోజలను తన బావమ్మర్ది కలాలి సత్యనారాయణ రామక్కపల్లి గ్రామం నాగిరెడ్డిపేట మండలం దగ్గర నుండి తీసుకువచ్చి దానితో కల్తీ కల్లు తయారు చేస్తున్నట్లు తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నారని పేర్కొన్నారు. కల్లు దుకాణంలో నుండి రెండు కల్లు సీసాలను ఒక సెల్ఫోను స్వాధీన పరుచుకున్నమన్నారు. అదే సమయంలో మరో వ్యక్తిపై అనుమానం రావడంతో పసిగట్టిన పోలీసులు అతనిని సోదా చేయగా 20 గ్రాముల అల్ప్రోజలం అతని దగ్గర దొరికిందన్నారు. అతని విచారించడంతో కలాలి సత్యనారాయణ అలియాస్ సత్యం గౌడ్ నని మా బావ రమేష్ గౌడ్ కు అల్ప్రోజోలం ఇవ్వటానికి వచ్చానని తెలిపారని చెప్పారు. గత రెండు సంవత్సరాల నుండి అల్ప్రోజలం మా బావకు అమ్ముతున్నానని చెప్పడంతో అతని దగ్గర ఉన్న సెల్ ఫోన్ ను ఇద్దరు నిందితుల నుండి 50 గ్రాముల నిషేధిత అల్ప్రోజలంను రెండు సెల్ఫోన్లను స్వాధీనపరచుకొని రిమాండ్ కు తరలించామన్నారు. నిషేధిత అల్ప్రోజలం పట్టుకున్న ఎస్సై అరుణ్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్ భైరవ ప్రసాద్,రమేష్, రామస్వామి, సంపత్ కుమార్ లను ఆయన అభినందించారు.

# విధుల్లో చేరిన ఉపాధ్యాయులు...

**భీమ్గల్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**



కొత్తగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్లు 32, స్కూల్ అసిస్టెంట్ లు 12 మంది తమ నియామకపు పత్రాలను మండల విద్యాశాఖ అధికారి స్వామి కి అందజేశారు. వీరిని ఎంఈవో విధుల్లో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పి. అర్.టి.యు మండల అధ్యక్షుడు ఎడ్ల శేఖర్, ప్రధాన కార్యదర్శి రాస దయాకర్, యూనియన్ నాయకులు ప్రభాకర్,మేకల వినోద్, తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని సబ్ కలెక్టర్ కు వినతి

## - వినతి పత్రం అందించిన వివిధ ప్రవేట్ కళాశాల యాజమాన్యాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 16 :**



గత మూడు సంవత్సరాలు నుండి కళాశాలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడానికి కృషి చేయాలని కామారెడ్డి జిల్లా బాన్సువాడ, పిట్లం, బిచ్కుంద, జుక్కల్ మండలలోని వివిధ ప్రవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుండి రీయంబర్స్మెంట్ రాకపోవడం వలన కళాశాల అద్దె చెల్లించడము, అధ్యాపకులకు జీతాలు ఇవ్వడము, కరెంటు బిల్లులు కట్టుకోవడం ఇబ్బందిగా మారిందని, రాష్ట్ర నాయకులు పిలుపుమేరకు ఈనెల 14వ తేదీ నుండి నిరవధిక బందును పాటిస్తున్నామని, కావున రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు సహృదయంతో తొందరగా స్పందించి బకాయిలు నాశనం కాకుండా విడుదల చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండలములోని ఎస్ ఎస్ ఎల్, శశాంక్ డిగ్రీ %డ% పీజీ కళాశాల, శశాంక్ డిగ్రీ కళాశాల, పిట్లం ఎస్ వి డిగ్రీ కళాశాల, జుక్కల్ రెయిన్బో డిగ్రీ కళాశాల, మద్నూర్ రత్న డిగ్రీ కళాశాల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# నూతన పుర పాలక చైర్మన్ కు సన్మానం..!

## - క్రైస్తవ మైనార్టీ అధ్యక్షుడు సుజిత్ కుమార్..!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



ఎల్లారెడ్డి క్రైస్తవ మైనార్టీ యువత ఆధ్వర్యం లో మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పురపాలక చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను క్రైస్తవ మైనారిటీ అధ్యక్షుడు సుజిత్ కుమార్ ఆధ్వర్యంలో చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు అనంతరం క్రైస్తవ మైనార్టీ అధ్యక్షుడు సుజిత్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన పద్మ శ్రీకాంత్ కు అన్ని రకాలుగా క్రైస్తవ యువత ఆయన వెంట ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు నిరుపేద క్రైస్తవ సోదర సోదరిమణులకు ప్రభుత్వం నుంచి అందే అభివృద్ధి పథకాలను అందించేందుకు కృషి చేయాలని వారు కోరారు అందుకు మున్సిపల్ చైర్మన్ సుముకత వ్యక్తం చేశారు తన వంతు సహకారాలు అందించి మరియు ఎమ్మెల్యే తరపున వచ్చే పథకాలను అందజేయడానికి కృషి చేస్తానని వారికి ఈ కార్యక్రమంలో ప్రభాకర్, చైతన్య, నాని ,రాజు, విజయ్, సీఎస్ఐ చర్చ్ కాంపౌండ్ లో నివసిస్తున్న క్రైస్తవ మైనార్టీ యువకులు పాల్గొన్నారు

# ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకూడదు

## - తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్

**బీర్కూర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. బుధవారం రోజు బీర్కూర్ మండలంలోని భైరాపూర్ సొసైటీ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తమ పంటలను ధాన్యాన్ని విక్రయించాలని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆర్థికంగా వృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని, ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గతంలో ఎన్నడూ లేని విధంగా రుణమాఫీ జరిగిందని తెలిపారు. రైతుల కు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని విడతలవారీగా మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని కొంతమంది రైతులకు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తేడాల వల్ల ఆలస్యమైందని త్వరలోనే అర్హులకు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బోయిన శంకర్, బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు రఘు, విజయ ప్రకాష్, మొగులు గొండ, యమా రాములు, యూత్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కొట్టం గంగాధర్, కొరిమే రఘు తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్మీ పండగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

**లింగంపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



లింగంపేట్ మండల కేంద్రంలోని గ్యార్మి షరీఫ్ పండగ వేడుకల్లో మంగళవారం ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రానికి చెందిన హైకోర్టు లాయర్ మోహిని ఖాద్రి అతని ఫామ్ హౌస్ లో పవిత్ర గ్యార్మి షరీఫ్ పండగను ఘనంగా నిర్వహించారు. పెద్దల పండగ పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వేడుకల్లో ముస్లిం సోదరుల కావాలి పాటలు పలువురుని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు,మైనార్టీ పెద్దలు,యువకులు పాల్గొన్నారు. మండలంలోని పలువురికి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

## - డిసిసిబి డైరెక్టర్

**బిక్కనూర్, అక్టోబర్ 16 సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండోస్ సొసైటీ కార్యాలయ ఆవరణలో సొసైటీ చైర్మన్ బాలగౌని రాజాగౌడ్ తో కలిసి వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని, త్వరలో రైతులకు రైతు భరోసా కింద డబ్బులు జమ చేయబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాపానోల్ల స్వామి, మండల వ్యవసాయ అధికారి రాధారెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ గుడిసె విట్టల్, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మౌనిక, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు

# మండలానికి నూతన ఉపాధ్యాయుల నియామకం

**రెంజల్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

కొంచెం మండలంలోని వీటిలో పాఠశాలకు 13 మంది నూతన ఉపాధ్యాయులను నియామకం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. బుధవారం ఆయన ప్రకటనలో తెలుపుతూ మండలంలోని వివిధ పాఠశాలకు 13 మంది నూతన ఉపాధ్యాయులను నియామకం చేసినట్లు వారు తెలిపారు. వీరన్న గుట్ట ప్రాథమిక పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను, కూనేపల్లి పాఠశాలకు ఒకరిని, యుపిఎస్ సాటాపూర్ పాఠశాలకు ఒకరిని, కందకుర్తి జడ్పీహెచ్ఎస్ కు ఒకరిని, జెడ్పి హెచ్ ఎస్ తాడిబిలోలి పాఠశాలకు ఒకరిని, జి హెచ్ ఎస్ సాటాపూర్ కు ఒకరిని ఉపాధ్యాయులను నియమకం చేపట్టినట్లు వారిని తెలిపారు.

## లింగంపేట్ సబ్ డివిజన్ ఎడిగా మల్లేష్ బాధ్యతలు

**లింగంపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



లింగంపేట్ సబ్ డివిజన్ ఏడిగా మల్లేశం బుధవారం బాధ్యతలు చేపట్టారు. లింగంపేట్ టెక్నికల్ ఏఈ గా,సబ్ డివిజన్ ఇన్చార్జిగా విధులు నిర్వహించిన తిరుపతి రెడ్డి బదిలీపై మాచరెడ్డి ఎఈగ వెళ్లడంతో ఆయన స్థానంలో కామారెడ్డి సర్కిల్ లో ఏడిగా పనిచేసిన మల్లేశం బదిలీపై లింగంపేట్ కు రావడంతో అతనిని ట్రాన్స్కో ఏఈలు సాయినాథ్,హరీష్ రావు లు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ధర్మేందర్,లైన్మెన్ వహీద్,ఏఎల్ఎం యాదిరెడ్డి, ట్రాన్స్కో సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**బిక్కనూర్, అక్టోబర్ 16, సూర్యా మేజర్ న్యూస్ :**




రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి చెప్పారు. బుధవారం సొసైటీ కార్యాలయ ఆవరణలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. అనంతరం సొసైటీ పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, సొసైటీ ఉపాధ్యక్షుడు బంగ్లా రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈఓ శ్రీనివాస్, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించిన సొసైటీ చైర్మన్

**భిక్కనూర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా వ్యాపార సముదాయాల కొరకు నిర్మిస్తున్న కాంప్లెక్స్ నిర్మాణానికి సొసైటీ చైర్మన్ బాలగౌని రాజా గౌడ్ బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్.డి.సి.సి.బి బ్యాంకు సహకారంతో 30 లక్షల రూపాయల నిధులతో సొసైటీ ముందు కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఏఈ నరేష్, సొసైటీ డైరెక్టర్లు, సీఈవో మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి ఆహ్వానం

**కామారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 01 గంటల వరకు నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని ఆహ్వానించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని వారి ఇబ్బందులను తొలగించడానికి ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, యువత రక్తదానానికి ముందుకు రావాలని,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. రక్తదానం చేయాలనుకున్న వారు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తలసేమియా సికిల్ సెల్ సొసైటీ నిర్వాహకులు కోటపాటి రత్నావళి,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,కామారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పప్పుల రాజేంద్రప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

## కార్మిక శాఖ ద్వారా ఐటీఐ లో శిక్షణ..

**భీమ్‌గల్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



కార్మిక శాఖ ద్వారా ఐటీఐ లో శిక్షణ ఇవ్వనున్నట్లు కార్మిక శాఖ అధికారి ప్రభుదాస్ బుధవారం ప్రకటన లో తెలిపారు. భీమ్‌గల్ డివిజన్ లోని భవన, ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న వారి పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. టెన్త్ అర్హత ఉన్న పిల్లలు శిక్షణ కు అర్హులని అన్నారు. అవకాశాన్ని కార్మికులు వారి పిల్లలకు అందించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కొరకు 9492555346 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కు ఘనసన్మానం

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఇటీవల నూతనంగా ఎన్నికైన మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి కి బుధవారం ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని రాధా విఠల్ మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోయిని రాధ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులకు అత్యుత్తమ సేవలు అందించాలని, మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

**లింగంపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



డీఎస్సీ 2024 ఉత్తీర్ణులై నియమక పత్రం పొందిన అభ్యర్థులు కౌన్సిలింగ్ లో ఉత్తర్వులు పొందిన నూతన ఉపాధ్యాయులు లింగంపేట్ మండలంలోని వివిధ పాఠశాలలకు బుధవారం జాయిన్ అయినట్లు మండల విద్యాధికారి షౌకత్ అలీ తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ 03 సెకండ్ గ్రేడ్ టీచర్ 22 స్పెషలైజేషన్ టీచర్ 01 మొత్తం 26 మంది నూతన ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో విధుల్లో చేరారని పేర్కొన్నారు.

## నిషేధిత ఆల్ఫోజలం ఇతర రసాయనాలతో కల్తీ కల్లు తయారు చేస్తున్నా డని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కామారెడ్డి / లింగంపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**



మంగళవారం రోజున లింగంపేట్ పోలీస్ వారికి సూరాయిపల్లి గ్రామం లో రమేష్ గౌడ్ అనే వ్యక్తి నిషేధిత అల్ఫ్రోజోలం మరియు ఇతర రసాయన లతో కల్తీ కల్లు తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే లింగంపేట్ %ూ×% పబ్బ అరుణ్ గారు మరియు హెడ్ కానిస్టేబుల్ రాజేందేర్, కానిస్టేబుల్ భైరవ ప్రసాద్, రమేష్, రామస్వామి మరియు సంపత్ కుమార్ లు సురాయిపల్లి గ్రామంలో గల మహేశ్వరి రమేష్ గౌడ్ కి చెందిన కల్లు దుకాణంకి వెళ్లి గదిలో తనిఖి చేయగా ఒక ప్యాకెట్లో అల్ఫ్రోజలం కనబడింది, అట్టి అల్ఫ్రోజాలం (30 %స్త్రతీఎ%)ను స్వాదిన పరచుకుని, రమేష్ గౌడ్ విచారించగా తను అట్టి అల్ఫ్రోజాలంని తన బామ్మర్ది కలాలి సత్యనారాయణ %ం/శీ% సంగా గౌడ్, వయసు: 38 సం కులం: గౌడ్స్ నివాసం : %తీ/శీ% రామక్కపల్లీ ,నాగిరెడ్డిపేట్ మండలం దగ్గర నుండి తీసుకుని వచ్చి దానితో కల్లు తయారు చేసి ప్రజలకి అమ్ముతున్నాను అని తెలుపుతూ తను చేసిన నేరం ఒప్పుకున్నాడు. కల్లు దుకాణంలో నుండి అల్ఫ్రోజాలంను, రెండు కల్లు సిసాలను మరియు నిందుతుని దగ్గర నుండి ఒక సెల్ ఫోన్ స్వాదినపర్చుకున్నారు. మరో నిందుతుడు కలాలి సత్యనారాయణ గౌడ్ ఏ సత్యం గౌడ్ తెలుపుతూ మా బావ అయిన రమేష్ గౌడ్ కి దాదాపు రెండు సం!! రాల నుండి అల్ఫ్రోజాలం అమ్ముతున్నాను అని తెలుపుతూ ఈ రోజు కూడా రమేష్ గౌడ్ కి అల్ఫ్రోజాలం ఇవ్వటానికి రాగా తనని పట్టు కోవటం జరిగింది తన దగ్గర ఉన్న 20%స్త్రతీఎ%ల అల్ఫ్రోజాలంని మరియు నిందుతుని దగ్గర ఉన్న సెల్ ఫోన్ స్వాదిన పరచుకున్నాము. ఇద్దరి వద్ద నుండి మొత్తం 50%స్త్రతీఎ% ల నిషేదిత అల్ఫ్రోజాలంను , రెండు సెల్ ఫోన్ లు స్వాదిన పర్చుకుని కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్ కి పంపనైనది.లింగంపేట్ %ంఅజూ% అరుణ్ సార్ గారిని మరియు వారి సిబ్బందిని ఎల్లారెడ్డి %ఋూా% శ్రీనివాసులు సార్ అభినందించనైనది.

## సిఐటియు ఆధ్వర్యంలో దేశాయి బీడీ కంపెనీ ముట్టడి

### - రెండు గంటల పాటు కార్మికులతో భారీ ధర్నా దిగివచ్చిన యాజమాన్యం

**కామారెడ్డి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా దేశాయ్ బీడీ కంపెనీ ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది రెండు గంటల పాటు జరిగిన ఆందోళన కి యాజమాన్యం దిగవచ్చి చర్చలకు పిలిచింది .పోలీసులు ప్రవేశించి ఆందోళనను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు ఎంతటికి కార్మికులు వినకపోవడంతో దేశయీ బీడీ యాజమాన్యం వచ్చి చర్చలకు పిలిచి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన తాత్కాలికంగా విరమించారు. ఈనెల 23న చర్చల ద్వారా సమస్య పరిష్కారం చేద్దామని యాజమాన్యం ప్రకటించింది. లిఈ సందర్భంగా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ గారు జిల్లా అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారా□నాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేసిన భారీ సంఖ్యలో కార్మికులు వచ్చి విజయవంతం చేశారని అన్నారు. దేశాయ్ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి ప్రతి 1000 రూపాయలకు పది రూపాయల చొప్పున అన్యాయంగా వసూలు చేస్తుందని కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు మొత్తం 52 సెంటర్లలో సుమారు



100 కోట్లకు పైగా అవినీతికి కార్మికుల డబ్బును దోచుకున్న దానిలో దేశాయి బీడీ యాజమాన్యం ఉన్నదని దీని మీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి నిజాలు బయటపెట్టి కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా శాంపిల్ బీడీ ల పేరుతో రోజుకు 400 బీడీలు వసూలు చేస్తున్నారని వెంటనే అది ఆపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కురుకురే ప్యాకెట్లను కార్మికులను ఇష్టం లేకున్నా కొనమని బలవంతం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు వెంటనే ఈ సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున కార్మికులను ఐక్యం చేసి మరోమారు దేశ బీడీ కంపెనీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు బాలమణి, ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, అరుణ్ ,శ్రీహరి రాణి భాగ్యమ్మ రేణుక లక్ష్మి ,ప్రేమ లత, జ్యోతి, సత్యం ,రాజనర్సు, వాణి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి - ఎంపిఓ మలహరి

**లింగంపేట్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

లింగంపేట్ మండలంలోని గ్రామాలన్నిటిని పరిశుభ్రంగా ఉంచే విధంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీఓ మలహరి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఆయన బుధవారం మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి,మాలపాటి గ్రామాలను సందర్శించారు.పంచాయతీ కార్యాలయల్లోని పలు రికార్డులు పరిశీలించి గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని అన్నారు.అనంతరం పాఠశాలలను విజిట్ చేసి విద్య బోధన పై ఆరా తీస్తూ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని



ఉపాధ్యాయులకు తెలిపారు.

## మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్16, సూర్య మేజర్ న్యూస్ :**

నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ కిచెన్నపేట్ సొసైటీ పరిధిలో తాండూర్ గ్రామంలో బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి లు కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తాండూర్ సొసైటీ పరిధిలోని తాండూర్ కిచ్చన్నపేట, మాటూర్, మసానిపల్లి,ఆత్మకూర్,జలల్ పూర్,అచ్చాయిపల్లి,మెల్లకుంట తాండ,జాప్తి జానకంపల్లి,బొల్లారం,రాఘవపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు కలిసి ప్రారంభించారు. అలాగే మండలంలోని మాల్ తుమ్మెద సొసైటీ పరిధిలో చేనూరు, వాడి, పోచారం, వదలపర్తి, గోలి లింగాల్, గ్రామాలలో సొసైటీ చైర్మన్ దుండిగళ్ళ నర్సింలు తహసిల్దార్ శ్రీనివాస్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నె ప్రభాకర్ మాట్లాడుతూ.ఏ-గ్రేడ్ ధాన్యం ధర క్వింటాల్కు రూ.2,320, బి-గ్రేడ్ రూ.2,300 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దివిటి రాజ్ దాస్, మండల వ్యవసా- య అధికారి, సొసైటీ ఉపాధ్యక్షుడు మిద్దె బాబు రావు, సొసైటీ డైరెక్టర్లు, శ్రీనివాస్ రెడ్డి,యాదయ్య, రామకృష్ణ, నాగేశ్వర్, ఆరిఫ్,నాయకులు రాంచంద్రారెడ్డి, రాజిరెడ్డి, సిద్దయ్య, దుర్గారెడ్డి, నారాయణ,కార్యదర్శులు జైపాల్ రెడ్డి, సందీప్, రైతులు పాల్గొన్నారు.

